నర్సాపూర్(టీ) పీహెచ్‌సీ తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన

ఇచ్చోడ, అక్టోబర్ 7: నర్సాపూర్(టీ) పీహెచ్‌సీని సోమవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన తనిఖీ చేశారు. రికార్డులు, ఏఎన్‌సీ వైద్య పరీక్షల రికార్డులు పరిశీలించారు. వైద్య కార్యక్రమాలు, పీహెచ్‌సీలో ప్రసవాలు పెంచాలని సూచించారు. ఆమె వెంట డాక్టర్ హిమబిందు, వైద్య సిబ్బంది ఉన్నారు.

నేడు దివ్యాంగులకు బస్‌పాసుల జారీ

బోథ్, అక్టోబర్ 7 : బోథ్‌లోని రైతు వేదికలో మంగళవారం దివ్యాంగులకు బస్ పాసుల జారీ కోసం శిబిరం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో జీవన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు శిబిరానికి సదరం జిరాక్స్ కాపీ, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో పాటు రూ.50 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆర్థో సంబంధించిన వారు 40 శాతానికి పైగా, చెవిటి, మూగ, అంధులు వారు వందశాతం, మానసిక దివ్యాంగులు ఐక్యూ 0-69 వరకు ఉన్న వారికి పాసులు జారీ చేస్తారని పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆదివాసీ గిరిజనులకు అన్యాయం

మాట్లాడుతున్న సచిన్

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 7 : ప్రభుత్వం నిర్వహించిన జనరల్ డీఎస్సీలో ఆదివాసీ అభ్యర్థులకు అన్యాయం చేసిందని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సచిన్ అన్నారు. సోమవారం నిర్మల్‌లోని టీఎన్‌జీవోస్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతంలోని టీచర్ పోస్టుల భర్తీకి ఏజెన్సీ డీఎస్సీ వేయాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని జీవో 9ను పునరుద్ధరణ చేసి గిరిజన గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఫారెస్ట్ అనుమతులు లేక ఆగిపోయిన గిరిజన ప్రాంతాల్లోని రహదారులకు అనుమతులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి శంభు, నాయకులు సత్యనారాయణ, వంశీ పాల్గొన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

దిలావర్‌పూర్, అక్టోబర్ 7 : గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో అరుణరాణి సూచించారు. సోమవారం దిలావర్‌పూర్, సాంగ్వీ, కంజర్, బన్సపల్లి గ్రామాలను ఆమె సందర్శించారు. అనంతరం గ్రామ పంచాయతీలో పారిశుధ్యం గురించి పంచాయతీ కార్మికులకు, కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. రెండు రోజులుగా గ్రామాల్లో అడెల్లి పోచమ్మ జాతర జరిగిందని అందులో భాగంగా పారిశుధ్యం ఏర్పడిందని వాటిని శుభ్రం చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

భైంసా, అక్టోబర్ 7: భైంసాలోని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎండీ సిరాజుద్దీన్ అనారోగ్యం బాగాలేనందున సోమవారం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండీ ఫారూఖ్ హైమద్, ఉన్నారు

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

ఎదులాపురం, అక్టోబర్ 7 : గజా, పాలస్తీనాపై ఇజ్రాయిల్ అమానుష దాడులను వెంటనే ఆపాలని సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు ముడుపు ప్రభాకర్ రెడ్డి, దర్శనాల మల్లేశ్ డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ఆదిలాబాద్‌లోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా నిరసన చేపట్టి దిష్టిబొమ్మను దహనం చేశారు. తమ ప్రాంతం కోసం దేశం కోసం ఈ పోరాటం చేస్తున్న పాలస్తీనాకు తమ మద్దతు ఉంటుందన్నారు. దాడులు ఆపి శాంతిని పాటించాలని కోరారు. కార్యక్రమంలో వామపక్షాల నాయకులు వెంకట నారాయణ, కుంటాల రాములు, చిన్నన్న, బండి దత్తాత్రి, మంజుల పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 7: సంవత్సరం నుంచి కొనసాగుతున్న ఇజ్రాయిల్ పాలస్తీనా యుద్ధం వెంటనే ఆపాలని కోరుతూ సోమవారం వామపక్షాల ఆధ్వర్యంలో నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి విలాస్ మాట్లాడుతూ అగ్నికి ఆజ్యం పోసినట్లు అమెరికా యుద్ధాన్ని కొనసాగించాలని చూస్తుందని యుద్ధం వద్దు శాంతి కావాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ఎన్ రెడ్డి, రమేశ్, అనంత రావు, పోశెట్టి, గంగన్న పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

బజార్‌హత్నూర్, అక్టోబర్ 7: వరల్డ్ కాటన్ డే సందర్భంగా టెంబి గ్రామంలో ఐఐఎల్ ట్రాక్టర్ బ్రాండ్ కంపెనీ సిబ్బంది రైతులకు పత్తి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పత్తి పంట సస్యరక్షణ, అధిక దిగుబడి కోసం ట్రాక్టర్ బ్రాండ్ వారి షీన్వ, హెర్కిలాస్ మందులు ఉపయోగించడం వల్ల రైతులకు కలిగే లాభాలను వివరించారు. అంతకుముందు పత్తి పంటల్లో వచ్చే తెగుళ్లకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సెల్స్‌మెన్ గణేశ్‌రెడ్డి, సిబ్బంది అజయ్, సాయి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/s. Shriram Finance Ltd, Bhainsa Branch, Dist. Nirmal** agreed to accord Loan to **Mohammed Shahruq** S/o. Abdul Raheem, Aged 30 Yrs, Occ: Business, R/o. H.No.4-2-93, Zainula buddin Gally, Bhainsa Town and Mandal, Nirmal (Dist) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised after wards shall be deemed to be 'Waived' and not binding on my client Comapny and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

That the open plot No.30 in Survey No. 231/**e** Admeasuring area 1200.00 Square feet, equal to 133.33 Square Yards, near to H.No.4-3-58/8A/84, situated in Bhainsa Town and Mandal, Nirmal District within the limits of Municpality, Bhainsa under the Jurisdiction of Regn. Sub Dist. Bhainsa, Regn. Dist. Adilabad. Bounded as below: East: Plot No.13, West: 25' Feet Wide Road, North: Plot No.29, South: Plot No.31

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:9848094409

తులం బంగారం ఇంకెప్పుడు ఇస్తారు..?

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



తానిసి: కల్యాణ లక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

తానిసి, అక్టోబర్ 7 : కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిందని కల్యాణ లక్ష్మి చెక్కుతో తుల బంగారం ఇంకెప్పుడు ఇస్తారని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ప్రశ్నించారు. సోమవారం తానిసిలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు రూ.లక్షా 116 చొప్పున కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డితో కలిసి అందజేశారు.

సోయాబీన్ కొనుగోలు కేంద్రం ప్రారంభం..

మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే జాదవ్ అనిల్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డితో కలిసి ప్రారంభించారు. ముందుగా రైతులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారుల వద్ద అమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ధర సోయా క్వింటాల్‌కు రూ.4895 ప్రకటించిందని అన్నారు. మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు అధికారులు తగిన వసతులు కల్పించాలని అన్నారు. జిల్లాకు చెందిన హమాలీ కార్మికులు కొనుగోలు కేంద్రాల్లో పని కల్పించాలని కోరగా ఎమ్మెల్యే వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముందుగా పొన్నారి గ్రామంలో స్టీల్ బ్యాంక్ యూనిట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీవో మోహన్ రెడ్డి, పీఏసీఎస్ సీఈవో కేశవ్, వైస్ చైర్మన్ ధనుంజయ్, బీఆర్ఎస్ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్, మాజీ వైస్ ఎంపీపీ రఘు, మాజీ సర్పంచ్‌లు నర్సింగ్, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు మహేందర్, వినోద్ రెడ్డి, రజినీకాంత్, చందర్ రెడ్డి, ఆనంద్, రమణ, అశోక్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

తలమడుగు, అక్టోబర్ 7 : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. సోమవారం సుంకిడి గ్రామంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి మండపాలను దర్శించుకున్నారు. ప్రత్యేక పూలు నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గ్రామస్తులు డప్పుచప్పుళ్లతో స్వాగతం పలికారు. గ్రామస్తులు సన్మార్గంలో నడవడం అభినందనీయమన్నారు. యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యేను మండపాల నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

10న బతుకమ్మ, 12న దసరా వేడుకలు

కరపత్రాలు విడుదల చేస్తున్న సభ్యులు

ఎదులాపురం, అక్టోబర్ 7 : సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన బతుకమ్మ, 12వ తేదీన దసరా వేడుకలు నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి తెలిపారు. సోమవారం ఆదిలాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వేడుకలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి మాట్లాడుతూ పట్టణంలోని రాంలీలా మైదానంలో ఈ నెల10వ తేదీన బతుకమ్మ వేడుకలు, 12న రావణ దహన కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇందుకు సబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కార్యక్రమాల్లో మహిళలు, పిల్లలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి మధవ్, ఉపాధ్యక్షుడు లోలపు శ్రీనివాస్, కోశాధికారి పనకంటి సూర్యకాంత్, కార్యనిర్వాహక కార్యదర్శి రవీందర్, సంయుక్త కార్యదర్శులు ఎనగంటి ప్రకాశ్, రాఘవేంద్ర, సంతోష్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి

క్రికెట్ క్రీడాకారులకు యూనిఫాంలు పంపిణీ చేస్తున్న బంజారా సంఘం రాష్ట్రీయ నాయకుడు జాదవ్ సంజీవ్‌నాయక్

నార్నూర్, అక్టోబర్ 7 : క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని బంజారా సంఘం రాష్ట్రీయ నాయకుడు జాదవ్ సంజీవ్‌నాయక్ ఆకాంక్షించారు. మాన్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాజుల్‌గూడలో క్రికెట్ క్రీడాకారులకు ఉచితంగా యూనిఫాంలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉట్నూర్‌లో యూసీటీ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు కొనసాగుతున్న నేపథ్యంలో క్రికెట్ జట్టుకు జెర్సీలను అందజేశామన్నారు. పోటీలో ప్రతిభను కనబర్చి నార్నూర్ మండలానికి మంచి గుర్తింపును తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాథోడ్ సావిందర్, మాజీ ఎంపీటీసీ జాదవ్ రేణుకదిలీప్, రాథోడ్ గోవింద్, గణేశ్, సుశీల్, శ్రీనివాస్, సుభాష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

అడవులపై అవగాహన కలిగి ఉండాలి

అడవులపై అవగాహన కల్పిస్తున్న బీట్ ఆఫీసర్ కాలేందర్

ఇచ్చోడ, అక్టోబర్ 7 : అడవులు, వన్యప్రాణులపై అవగాహన కలిగి ఉండాలని సిరికొండ బీట్ ఆఫీసర్ కాలేందర్ అన్నారు. సోమవారం సిరికొండ సెక్షన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వన్యప్రాణులు, అడవుల సంరక్షణ గురించి అవగాహన ఉండాలన్నారు. చెట్లతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. కార్యక్రమంలో హీరాలాల్, విద్యార్థులు నిరంజన్, మారుతి, రమేశ్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

తమిళ నాడులో మండల కళాకారుల ప్రతిభ

ఉత్సవాల్లో పాల్గొన్న మండల కళాకారులు

ఇచ్చోడ, అక్టోబర్ 7: తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్ యోగా సెంటర్‌లో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల్లో ఇచ్చోడ మండలం దుబార్‌పేట్ గ్రామానికి చెందిన ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం ఖిక్రీ, డెంసా, గుస్సాడీ బృందాలు ప్రదర్శనతో అదరగొట్టారు. కార్యక్రమంలో ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్, కార్యదర్శి ఆనంద్, ఖిక్రి కళాకారులు కాత్లే లక్ష్మణ్, డెంసా బృందం నాయకురాలు సలాం జల్కార్ దేవి, గుస్సాడీ బృందం నాయకులు మెస్రం ప్రకాశ్, సభ్యులు గంగారాం, రాము, తులసి, సరస్వతి, వనిత, సుజాత, లలిత, బోవెన్ రావ్, జగదీశ్, అనిల్, గజానంద్, దత్తు, లక్ష్మణ్, ఉషియన్ పాల్గొన్నారు.

వైభవంగా కుంకుమ పూజలు

ఖానాపూర్/బోథ్/ఉట్నూర్‌రూరల్/భీంపూర్/ముధోల్/తానిసి, అక్టోబర్ 7: ఖానాపూర్‌లోని అంబేద్కర్‌నగర్, విద్యానగర్, బోథ్, ఉట్నూర్ మండలం వేణునగర్, భీంపూర్ మండలం కరంజి(టీ), పిప్పల్‌కోటి, గోముత్రి, అంతర్గాం గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాల్లో , ముధోల్‌లోని మహాలక్ష్మి గల్లీలో శ్రీ సర్వశక్తి దుర్గామాత వద్ద, తానిసి మండలం కప్పర్ల గ్రామంలోని అరుణోదయ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గమాత మండపం వద్ద సోమవారం మహిళలు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు. ఖానాపూర్‌లోని ఇందిరానగర్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద మహిళలు బోనాలు తీశారు.

రూ.7,33,999లతో అలంకరణ

నిర్మల్‌అర్బన్: నగదుతో అమ్మవారి అలంకరణ

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 7 : నిర్మల్‌లోని ద్యాగవాడ కాలనీలోని హనుమాన్ ఆలయంలో ప్రతిష్ఠించిన అమ్మవారిని ఆదివారం రాత్రి రూ.7,33,999 నగదుతో మహాలక్ష్మిగా అలంకరించారు. మార్కెట్‌లో చలామణిలో ఉన్న 10, 20, 50, 100, 200, 500 రూపాయల నోట్లతో భక్తులు అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

బోథ్: కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

దుర్గాదేవికి మాజీ జడ్పీటీసీ పూజలు

తలమడుగు, అక్టోబర్ 7 : మండల కేంద్రంలోని బీసీ కాలనీలో, దహేగాం గ్రామంలోని దుర్గామాత మండపాల వద్ద సోమవారం మాజీ జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంటలు సమృద్ధి పండాలని, ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్యాణం లక్ష్మీరాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంచందర్ దేశ్‌ముఖ్, పోతయ్య, రఫిక్, సురేందర్, మహేందర్, లక్ష్మణ్ యాదవ్, భాస్కర్, రావుల నారాయణ పాల్గొన్నారు.

బోథ్, అక్టోబర్ 7: పొచ్చెరలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. సోమవారం ఐదో రోజు బ్రహ్మం గారి ఆలయ ఆవరణలో ప్రతిష్ఠించిన పంచలోహ దుర్గాదేవి ఉత్సవ మూర్తి విగ్రహాన్ని పల్లకీలో పుర వీధుల గుండా ఊరేగించారు. గ్రామంలోని మహిళలు దుర్గమ్మకు బోనాలు సమర్పించారు. మండపంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

ఓపెన్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 7 : హైదరాబాద్‌లోని షేక్‌పేట్‌లో ఈ నెల 5,6 తేదీల్లో నిర్వహించిన బాక్సింగ్ పోటీల్లో నిర్మల్‌కు చెందిన బాలికలు ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు. జూనియర్స్‌లో అక్షయ(44-46 బరువులో), పీ అభినయ (50-53 బరువులో), బీ శ్రావణి (60-63 బరువులో) వెండి పతకం, ఎం వైష్ణవి (44-46 బరువులో), జ్యోతి (46-48 బరువులో) కాంస్య పతకం సాధించారు. సబ్ జూనియర్‌లో (35-37 బరువులో) కే నందిని, బీ హర్షిణి, త్రీని, జీ అక్షయ, కీర్తన కాంస్య పతకాలు సాధించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా బాక్సింగ్ సెక్రటరీ చందుల స్వామి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా బాక్సింగ్ అధ్యక్షుడు శ్రీధర్, రాష్ట్ర బాక్సింగ్ సెక్రటరీ రవీందర్ అభినందించారు.

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఉద్యోగులు

చెక్కు అందజేస్తున్న జేఏసీ చైర్మన్ టీఎన్జీవోస్, టీజీవోస్ ప్రధాన కార్యదర్శులు

ఎదులాపురం, అక్టోబర్ 7 : తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘ భవనంలో ఆఫీస్ బాయ్‌గా పని చేస్తున్న సిరికొండ మండలానికి చెందిన నవీన్ ఇటీవల మృతి చెందాడు. నవీన్ మరణంతో ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడంతో జేఏసీ చైర్మన్ సంద అశోక్ ఆధ్వర్యంలో ఉద్యోగులు బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం కింద రూ.70వేలు జమ చేసి జేఏసీ చైర్మన్ సంద అశోక్ ,టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్ ,టీజీవో సంఘం సహధ్యక్షుడు శివకుమార్ చెక్కు అందజేశారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు రాజేందర్ దేశ్‌పాండే, సంఘం బాధ్యులు అనిల్ పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు వచ్చేశాయ్

నార్నూర్ ఐకేపీ కార్యాలయానికి చేరుకున్న బతుకమ్మ చీరలు

నార్నూర్, అక్టోబర్ 7 : ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు త్వరలోనే పంపిణీ చేస్తామని ఐకేపీ ఏపీఎం మైస రమేశ్ అన్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయానికి సోమవారం బతుకమ్మ చీరలు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12,960 చీరలు వచ్చిన్నట్లు తెలిపారు. పండుగకు ముందే చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. ఇక్కడ సిబ్బంది ఉన్నారు.

పోగొట్టుకున్న బ్యాగ్ భక్తురాలికి అందజేత

బాసర, అక్టోబర్ 7 : బాసర సరస్వతీ అమ్మవారి దర్శనానికి సోమవారం నిజామాబాద్ జిల్లా రెంజల్ గ్రామానికి చెందిన భక్తురాలు వచ్చింది. గోదావరి పుష్కరఘాట్ వద్ద హ్యాండ్ బ్యాగ్ మరిచి పోయింది. దీంతో అక్కడి గంగపుత్రులకు హ్యాండ్‌బ్యాగ్ దొరికింది, దాంట్లో రెండు సెల్‌ఫోన్స్, నగదు, ఉండడంతో భక్తురాలిని గుర్తించి అందజేశారు. దీంతో భక్తురాలు వారికి కృతజ్ఞతలు తెలిపింది.

ముగిసిన శిక్షణ తరగతులు

సర్టిఫికెట్లు అందుకున్న మంచినీటి సహాయకులు

ఇచ్చోడ(సిరికొండ), అక్టోబర్ 7: సిరికొండలోని కార్యాలయంలో నాలుగు రోజుల నుంచి మంచినీటి సహాయకులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు సోమవారం ముగిశాయి. శిక్షణ పొందిన మంచినీటి సహాయకులకు మిషన్ భగీరథ ఈఈ చంద్రమోహన్ సర్టిఫికెట్లు అందజేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్ఈ సురేశ్, ఏఈ జైపాల్, ఎంపీడీవో రవీందర్, ఎంపీవో సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

కరెంట్ సమస్యలు పరిష్కరించండి

ఉట్నూర్ రూరల్, అక్టోబర్ 7 : కరెంట్ సమస్యలు పరిష్కరించాలని గంగన్నపేట్ రైతులు సోమవారం ఉట్నూర్‌లోని విద్యుత్ శాఖ డీఈ సుభాష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తక్కువ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. బావుల కింద పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఎక్కువ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ బిగించి, పంట కోతల అనంతరం శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు. ఇక్కడ రైతులు లావుడ్యా పరశురాం, బోర్లకుంట రాజన్న, జాడి లింగన్న, చెంచాల రమణ, ముంజం ఆశన్న, గవాస్కర్, జాడి మల్లేశ్, రాజేశ్వర్, శివ ప్రసాద్ ఉన్నారు.

ఫ్యామిలీ డిజిటల్ సర్వే పరిశీలన

ఇచ్చోడ, అక్టోబర్ 7: అడిగామ(బీ)లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డిజిటల్ సర్వేను సోమవారం జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి పరిశీలించారు. సర్వే చేసిన వివరాలను పరిశీలించారు. తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో లక్ష్మణ్, అధికారులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మల్లాపూర్, అక్టోబర్ 7: మల్లాపూర్ మండలం సంగెం-శ్రీరాంపూర్ గ్రామంలో టాటా ఏసీ వాహనాన్ని ద్విచక్రవాహనం ఢీ కొట్టిన ఘటనలో అడ్లూరి నర్సయ్య (40) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ సోమవారం తెలిపారు. ఆయన వివరాల ప్రకారం..నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన అడ్లూరి నర్సయ్య తన ద్విచక్ర వాహనంపై వ్యక్తిగత పనుల నిమిత్తం పాతదాంరాజ్‌పల్లి గ్రామానికి వచ్చి తిరిగి వెళ్తున్నాడు. సంగెం-శ్రీరాంపూర్‌లో రోడ్డుపై నిర్లక్ష్యంగా ఉన్న ఓ టాటా ఏసీ వాహనాన్ని వెనుక భాగంను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో నర్సయ్యకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు డ్రైవర్ ప్రసాద్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ముగ్గురిపై కేసు నమోదు

బోథ్, అక్టోబర్ 7: సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు పోస్ట్ చేసిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎల్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బోథ్ సీహెచ్‌సీ డాక్టర్ రవీంద్ర ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

మృతుడి ఆచూకీ గుర్తింపు

బూర్కే శివాజీ (ఫైల్)

నర్సాపూర్ (జీ), అక్టోబర్ 7 : రాంపూర్ గ్రామ శివారులోని ఎర్ర గుంట చెరువులో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం కాగా నర్సాపూర్ (జీ) పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. సోమవారం ఉదయం గుర్తు తెలియని మృతదేహం యొక్క కుటుంబ సభ్యులు వచ్చి దుస్తులను చూసి గుర్తుపట్టారు. సారంగాపూర్ మండలం ఆదివాసీగూడ గ్రామానికి చెందిన బూర్కే శివాజీ(46) అని తెలిపినారు. మృతుడి కుటుంబం 16 సంవత్సరాల క్రితం బతుకు దెరువు కోసం రాంపూర్ గ్రామానికి వచ్చి కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నారు. శనివారం ఉదయం శివాజీ రాంపూర్ నుంచి సారంగాపూర్ గ్రామానికి బంధువుల ఇంటికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయలుదేరాడు. మృతుడికి ప్రతి రోజూ మద్యం తాగే అలవాటు ఉండేది. శనివారం కూడా మద్యం మత్తులో బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెంది ఉండవచ్చునని కుటుంబ సభ్యుల అభిప్రాయం. మృతుడికి ఇద్దరు కూతుర్లు, ఇద్దరు కుమారులు ఉన్నారని ఎస్ఐ హన్మాండ్లు తెలిపారు.

బైంసాలో స్వచ్ఛందంగా బంద్

భైంసా, అక్టోబర్ 7 : ఓ వర్గంపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ భైంసాలో సోమవారం స్వచ్ఛందంగా బంద్ పాటించారు. పట్టణంలో శాంతియుత వాతావరణానికి భంగం కలిగించేలా ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు తెలుపవద్దని భైంసా మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్ సూచించారు.

డీజేలు వినియోగిస్తే కేసులు

సారంగాపూర్, అక్టోబర్ 7: మండల పరిధిలో డీజేలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో డీజే యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతపరమైన ఊరిగిం